RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 129 శుక్రవారం, మార్చి 07 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665
7382566600



### బెజెపి శ్రేణుల్లో
## కొత్త ఉత్సాహం
**రెండు ఎమ్మెల్సీల గెలుపుతో సంబరాలు**

**హైదరాబాద్,మార్చి6:**ఎమ్మెల్సీ ఎన్ని కల్లో గెలుపుతో బీజేపీలో కొత్త ఉత్సాహం నెల కొంది. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్య ర్థులు విజయఢంకా మోగించడంతో కమలం పార్టీలో నయా జోష్ కనిపిస్తోంది. పార్టీ కార్యా లయం వద్ద గత రెండురోజులుగా సందడి వాతావరణం కనిపిస్తోంది. వచ్చిపోయే వారితో పాటు, ఒకరి నొకరు అభినందనలు తెలుసు కుం టున్నారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నిక ల్లోనూ ఇదే జోష్ చూపాలని పార్టీ నేతలు చర్చి స్తున్నారు. ఈ జోష్‌తోనే రాబోయే అన్ని ఎన్నిక ల్లోనూ విజ యం సాధించాలనే పట్టు దలతో ఉంది బీజేపీ. ఇందు కోసం ఇప్పటి నుంచే ప్రణా ళికలను కూడా రూపొందిస్తోంది. ఇక తెలంగాణలో కాంగ్రెస్‌ను ప్రత్యామ్నాయం తామే అని బీజేపీ నేతలు చెబుతున్నారు.

# కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టారు
## మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చండి**
**ఎమ్మెల్సీల విజయంతో మా బాధ్యత పెరిగింది**
**సిఎం రేవంత్ గాలి మాటలకు సమాధానం చెప్పాలా**

**హైదరాబాద్,మార్చి6:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి అఖండ విజయాన్ని కట్టబెట్టిన తెలంగాణ సమాజానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు . బీజేపీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ విజయం తెలంగాణ సమాజానికి, ఉపాధ్యాయులకు అంకితం ఇస్తున్నామని అన్నారు.రెండు ఎమ్మెల్సీలు ఏక కాలంలో రావడం చాలా సంతోషం. గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రత్యామ్నాయ పార్టీగా బీజేపీని ఆదరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే కాంగ్రెస్ తో సమానంగా తెలంగాణ సమాజం



బీజేపీకి ఎంపీ సీట్లు కట్టబెట్టింది . మూడు స్థానాల్లో రెండు కీలకమైనవి. కాంగ్రెస్ సిట్టి ంగ్ స్థానంలో బీజేపీని గెలిపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసం చేశాయని గ్రహించే రాష్ట్ర ప్రజలు బీజేపీని గెలిపి ంచారని కిషన్ రెడ్డి అన్నారు. రెండు ఎమ్మెల్సీల విజయంతో బీజేపీ బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి బీజేపీపైన అనేక తప్పుడు ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో బీజేపీని గెలిపించారని.. కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టారని కిషన్ రెడ్డి అన్నారు. శాసన మండలి, సభలో ప్రజల సమస్యలపైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం అన్నారు.

శాసన మండలి, సభలో తెలంగాణ ప్రజల గుండె చప్పుడు వినిపిస్తాం. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉంది. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర ుతాయన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు రెఫరండమని తాము అనడం లేదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇప్పటివరకైనా నెరవేర్చాలని గుర్తు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ గిఫ్ట్ మాకు అవసరం మాకు లేదు.. రాహుల్ గాంధీకి ఇచ్చుకోండి. తెలంగాణ ప్రజలు మాకు గిఫ్ట్ ఇస్తున్నారు.. ఇస్తారు.

### వైభవంగా యాదాద్రీశుడి బ్రహ్మోత్సవాలు
### గోవర్ధనగిరిధారిగా
## దర్శనమిచ్చిన నారసింహుడు



**యాదాద్రి,మార్చి6:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీన రసింహ స్వామి ఆలయంలో 6వ రోజు బ్రహ్మో త్సవాలు వైభవంగా సాగాయి. బ్ర హ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామి వారు గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. రాత్రి సింహ వాహ నంపై నరసిం హుడు ఆలయ పురవీధుల్లో ఊరే గుతూ భక్తుల కు దర్శనమిచ్చారు. సృష్టిలోని సకల ప్రాణులపై తన దయాగుణాన్ని ప్రసరి ంపజేసి అపూర్వమైన తన లీలామహత్యాలతో పరిపూర్ణ అవతారంలో లక్ష్మీనృసింహుడు భక్త జనుల పూజలు అందు కుంటున్నాడు. కాగా దివ్యాలంకారాలతో చేతిలో పిల్లన గ్రోవితో తన లీలామృత మృధుమధుర గానంతో సమ్మోహన పరుస్తూ ఏకశిఖరవాసుడు మురళీకృష్ణుడిగా భక్తజనులకు దర్శనమిచ్చారు.

### ఎస్సీ వర్గీకరణ ముసాయిదా
## బిల్లుకు కేబినెట్ ఆమోదం
**ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని సిఎం ఆదేశం**



**హైదరాబాద్,మార్చి6:** ఎస్సీ వర్గీ కరణ ముసా యిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసా యిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యా యపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ భేటీ కొనసాగింది. మాల, మాదిగ, డక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు. అందుకే ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్‌ను తిరిగి, కులాల మధ్య విభజించి పంచాలనే డిమాండ్ వినిపించింది. ప్రధానంగా రిజర్వేషన్ ఫలితాలు మాలలు వారు ఎక్కువ అనుభవించారు కాబట్టి, ఎస్సీ కులాలను వర్గీకరణ జరపాలంటూ మాదిగలు పోరాడారు.

### అసత్య ప్రచారాలు చేస్తూ
# పరువునష్టం కేసు వేస్తాం
**: టీజీపీఎస్సీ**



**హైదరాబాద్,మార్చి6:**తెలంగాణ పబ్లిక్ కమీషన్ (టీజీపీఎస్సీ) మొత్తం 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి సంబంధించి గతేడాది గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21వ తే దీ నుంచి అక్టోబర్ 27వ తేదీ వరకు మొత్తం 7 పేపర్లకు రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు మొత్తం 31,383 మంది క్వాలిఫై అవగా కేవలం 21,093 మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే 67.17 శాతం మాత్రమే పరీక్ష రాశారన్నమాట. దీని ప్రకారం ఒక్కో పోస్టుకు దాదాపు 38 మంది పోటీపడుతున్నారు. మరోవైపు గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాల వెల్లడికి ప్రభుత్వం చకచకా ఏర్పాట్లు చేస్తుంది. అయితే తాజాగా గ్రూప్ 1 ఉద్యోగాలపై కొందరు వ్యక్తులు తప్పుడు వార్తలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. తాజాగా వీటిపై స్పందించిన టీజీ పీఎస్సీ ఆ వార్తలను ఖండించింది. సోషల్ మీడి యాలో జరుగుతోన్న అసత్య ప్రచారంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. పరువునష్టం దావా వేస్తామంటూ కమిషన్ ప్రకటించింది. అతి త్వరలోనే గ్రూప్ 1 ఫలితాలు వెల్లడి స్తామని స్పష్టం చేసింది. మార్కుల జాబితాను వెబ్‌సైట్‌లో పెడతామని.. అభ్యర్థుల లాగిన్‌లో పేపర్ల వారీగా మార్కులు చేసుకోవచ్చని పేర్కొంది. అంతేకాకుండా గ్రూప్ 1 నియా మక ప్రక్రియ పారదర్శకంగానే జరుగుతోందని, ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసు కున్నామనీ పేర్కొంది. సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను అభ్యర్థులు నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. టీజీపీఎస్సీ గ్రూప్ -1 పోస్టుల అమ్మకమంటూ సోష ల్‌మీడి యాలో గత కొన్ని రోజులుగా జోరుగా ప్రచా రం జరగడంతో టీజీపీఎస్సీ స్పందించింది. తప్పుదోవ పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేస్తు న్న వారిపై మార్చి 5 బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.



### జానారెడ్డితో
## సిఎం రేవంత్ భేటీ

**హైదరాబాద్,మార్చి6:**తాజా రాజ కీయాల నేపథ్యంలో అనూహ్యంగా సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకు పైగా వీరి మధ్య పలు అంశా లపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తానని జానారెడ్డి బుధవారం మీడియాతో తెలిపారు. దీంతో వీరి భేటీపై అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

### ఎస్ఎల్‌బీసీ ఘనటపై నిజాలు దాస్తున్న కాంగ్రెస్
## ప్రమాదం గురించి పట్టించుకోలేదు
**కమీషన్ల కోసమే పనులు : మాజీమంత్రి కేటీఆర్ ఆరోపణలు**



**హైదరాబాద్,మార్చి6:**ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం నిజాలను దాచి ఉంచిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపి ంచారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగు తుందని ముందే రెండు నివేదికలు హెచ్చ రించినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శిం చారు. కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి, నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం ముందుకు పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్నా, కేవలం కమీషన్ల కోసమే పనులను నిర్వహించిందని కేటీఆర్ అన్నారు. ఆ నివేదికలలో చెప్పిన విధంగానే రెడ్ జోన్ ప్రాంతంలోనే ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎనిమిది కుటుంబాల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# బీజేపీ ఎమ్మెల్సీకి ప్రధాని అభినందనలు

**న్యూఢిల్లీ,మార్చి6:** తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయంతో కొత్తగా ఎన్నికైన మల్క కొమరయ్య, అంజిరెడ్డిని ప్రధాని మోదీ అభినందించారు. బీజేపీకి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలకు ధన్యవా దాలు తెలిపారు. ప్రజలతో కలిసి పనిచే స్తున్న తమ పార్టీ కార్యకర్తలను చూసి గర్విస్తు న్నానన్నారు. కరీంనగర్-ఆదిలాబాద్-నిజామా బాద్-మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజ కవర్గపు ఎమ్మెల్సీలుగా బీజేపీ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. కొమరయ్య విజయం రెండు రోజుల క్రితమే ఖరారుకాగా, పట్టభద్రుల ఫలితం బుధవారం వెలువడింది. కాగా, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోవడంతో.. రెండో ప్రాధాన్య



ఓట్లతో అంజిరెడ్డి గెలుపొందారు. రెండు రోజుల పాటు జరిగిన కౌంటింగ్ ప్రక్రియ అడుగడుగునా ఉత్కంఠ రేపింది. బీజేపీ-కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య 'నువ్వానేనా' అన్నట్టుగా గెలుపు దోబూచులాడింది. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో పట్టభద్రుల స్థానానికి మొత్తం 2,52,029 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 28,686 ఓట్లు చెల్లలేదు.వీటిలో 75,675 బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి, 70,565 కాంగ్రెస్ అభ్యర్థి నరేంద ర్‌రెడ్డికి, 60,419 ఓట్లు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు వచ్చాయి. నిబంధనల ప్రకారం మొదటి ప్రాధాన్యతలోనే 1,11,672 ఓట్లు పొందిన అభ్యర్థిని విజేతగా ప్రకటించాలి. కానీ మొదటి ప్రాధాన్యంలో ఏ అభ్యర్థికి కూడా అన్ని ఓట్లు రాలేదు. దీంతో రెండో ప్రాధాన్య ఓట్లు లెక్కించారు.

### కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కవర్గం సంతోషంగా లేరు
# స్కాలర్‌షిప్‌లు రాక విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు
**సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్,మార్చి6:** కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఓ వర్గం సంతోషంగా లేరని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పాలనపై అవగాహన సీఎం రేవంత్‌రెడ్డి అవగాహనరాహిత్యంతో అందరూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా స్కాలర్‌షిప్‌ల విష యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా విమర్శించారు. విదేశీ విద్యా పథకం కింద ఎంపికై, విదేశాలకు వెళ్లిన విద్యార్థులు స్కాలర్ షిప్ డబ్బులు రాక ఆవేదన చెందుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమన్నారు. నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తుండడం.. పేద, మధ్యతరగతి విద్యా ర్థులకు శాపంగా మారుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే



విషయమై డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదని, స్కాలర్‌షిప్‌ల బకాయిల విడుదలకు మార్చి వరకు సమయం ఉందని మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట చెప్పి మూడు నెలలు పూర్తి కావస్తుందని, ఇప్పటివరకు మూడు రూపాయల బకా యిలు కూడా చెల్లించిన దాఖలు లేవని వెల్లడించారు. రేవంత్ సర్కారుకు బడా కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేయడంపై ఉన్న ధ్యాస, పేద విద్యార్థుల చదువులకు బకాయిలు చెల్లించడంపై లేదని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సహా అగ్రవర్ణ పేద విద్యార్థులు విదేశాలకు వెళ్లి, ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రారంభించిన విదేశీ విద్య పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారుస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు ఒక్క విద్యార్థిని కూడా ఈ పథకం కింద ఎంపిక చేయలేదన్నారు. ఏడాదిన్నరగా ప్రక్రియ దరఖాస్తుల దశలోనే నిలిచిపోయిందని చెప్పారు. కొం దరు దరఖాస్తుదారులు ఇప్పటికే అప్పులు చేసి విదేశీ విద్యకు వెళ్లగా, మరికొందరు ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పథకంలో ఎంపిక అవుతామేమో అనే ఆశతో ఇక్కడే ఉండి ఎదురు చూస్తున్నారు.

### బంగారం..బంగారమవుతోంది
## అందనంతగా రోజురోజుకూ పెరుగుదల

- పదిగ్రాములు లక్షకు చేరడం ఖాయమంటున్న విశ్లేషకులు
- పెళ్లిళ్ల సీజన్‌లో మరింత భారంగా ధరల పెరుగుదల



**న్యూఢిల్లీ,మార్చి6:** బం గారం..బంగారమవుతోంది. అంద నంతగా రోజురోజుకూ ధరల పెరుగు దలకల వరానికి గురిచేస్తోంది. పదిగ్రాములు లక్షకు చేరడం ఖాయమంటున్న విశ్లేషకుల మాటలతో మరింత ఆందోళన వ్యక్తం అవుతోంది. పెళ్లిళ్ల సీజన్‌లో మరింత భార ంగా ధరల పెరుగుదల సామాన్యులకు భారంగా మారింది. ఇలా బంగారం, వెండి ధరలు అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్నాయి. గత మూడు నెలల్లోనే బంగారం ధరలు అమాంతంగా పదివేలకు పైగా పెరిగాయి. దీంతో దాని దూకుడు ఎలా ఉందో గమనించవచ్చు. శుభకార్యాలు, పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం ధరలు రోజు రోజుకు ప్రజలకు అందనంతగా పెరుగుతున్నాయి. బంగారం ధర పెరగడానికి అంతర్జాతీయ పరిణామాలు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. కాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారీఫ్‌హెచ్చరికలు, ఆర్‌బీఐ వడ్డీ రేట్ల కోత, ఫెడ్? వడ్డీ రేట్లు వంటి అంశాలు పసిడి ధరల్లో హెచ్చుతగ్గులకు కారణమవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ బంగారం ధర భారీగా పెరిగిన నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో బంగారు ఆభరణాలు కొనుగోలు చేయడం తప్పనిసరి అవుతోంది.

## ఎమ్మెల్యే కుమార్తె వివాహానికి హాజరైన చేగుంట నాయకులు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 7:**దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి కుమార్తె కీర్తి – నితీష్‌ల వివాహ మహోత్సవం సందర్భంగా ఈ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చేగుంట నాయకులు ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి,టిఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి,చలపతి,అయితరఘురాములు,వీరేశం,కాషాబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా ఎన్నికైన పింగిలి శ్రీపాల్ రెడ్డిని సన్మానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 06:**ఇటీవల జరిగిన నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన మాజీ పిఆర్ టియు నేత పింగిలి శ్రీపాల్ రెడ్డిని హైదరాబాద్‌లో సన్మానించారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన పిఆర్టియు మాజీ అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పిఆర్ టియు నేత చిత్తలూరి ప్రసాద్ పాల్గొన్నారు

## మహిపాల్ గౌడ్ ని పరామర్శించిన కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి



**మన ప్రజా ప్రతినిధి// మద్దూరు మార్చి 6:** నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహిపాల్ గౌడ్, అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న ఈ సందర్భంగా కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతిరెడ్డి, గురువారం రోజు ఇంటి దగ్గర పరామర్శించి మాట్లాడుతూ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నర్సింహులు,మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, నిర్జింత విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొని పరామర్శించారు.

## ఎమ్మెల్యే కుమార్తె వివాహ వేడుకలో కత్తి కార్తీక గౌడ్



**మనప్రతినిధి//దుబ్బాక:**దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి కుమార్తె కీర్తి – నితీష్ ల వివాహ మహోత్సవం సందర్భంగా ఈ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ ఈ కార్యక్రమంలో మల్లయిపల్లి మాజీ ఉపసర్పంచ్ రాములు, మహేందర్ గౌడ్, పరశురామ్,దుబ్బరాజా గౌడ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బ్రాంచ్ ను ప్రారంభించిన ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్



**మన ప్రజా ప్రతినిధి// కొత్తపల్లి మార్చి 6:** నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం భూనీడు గ్రామంలో గురువారం నూతనంగా ఏర్పడిన ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కోట్ల మహేందర్ రెడ్డి, ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీనివాస్, మాట్లాడుతూ రైతులకు, స్వయం శక్తి సభ్యులకు, అవసరమైన రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కొత్తపల్లి మండల పరిధిలో వివిధ గ్రామ ప్రజలకు బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి , అమృతమ్మ , వెంకటేష్ ,వెంకట్ రాములు, దేవదాస్, వెంకట్ రెడ్డి, వెంకటయ్య, రైతులు వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి సింగరేణి ఓబి ఆపరేటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## :ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసిఐ ) డిమాండ్

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 06:** సత్తుపల్లి సింగరేణి ఓబి కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి సివై పుల్లయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ శరత్ డిమాండ్ చేశారు. గురు వారం సత్తుపల్లిలో టీ యు సి ఐ కార్యాలయం లో సింగరేణి ఓబి కాంట్రాక్ట్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ,సింగరేణి ఓబి కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, వారికి ప్రతి నెల 10వతేదీ లోపు వేతనాలు చెల్లించాల ని,ఈపీఎఫ్ జీతంలో కట్ కాగానే మొబైల్లో మెసేజ్లు పంపించా లని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, పర్మినెంట్ కార్మికులకు లాగానే జీతాలు చెల్లించాలని వారు డి



మాండ్ చేశారు. సిఎల్సి రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రవి మాట్లాడుతూ, ఓబీలో కాంట్రాక్టు కార్మికులు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని,వారికి ఆరోగ్య చెకప్ చేయించాలని, వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని కోరారు. అనంతరం ఓబీ ఆపరేటర్ల నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అమర్లపూడి శరత్



ప్రవేశపెట్టడం జరిగింది. అధ్యక్షులుగాసి. హెచ్. వెంకటేష్ ఉపాధ్యక్షులుగా కె కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా పి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా ఎం రాజా కోశాధికారిగా వి అశోక్ తో పాటు పదిమందితో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి రమేష్ రవికుమార్ మురళీ కృష్ణ ప్రసాద్ రవి బాలరాజు రంగారావు తదితరులు పాల్గొన్నారు

# పీడిత ప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ..

### తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులను ప్రాణత్యాగం చేసిన పార్టీ సిపిఐ...... సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 06:**బిజెపిమతతత్వానికి వ్యతిరేకంగా పోరాడుదాం అంటూ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరులో జరిగిన కార్యక్రమంలో భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి అనేక పోరాటాలు నిర్వహించిందని పేదల కోసం నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ మాత్రమే అని తెలంగాణలో సాయుధ పోరాటం నిర్వహించి 4500 మంది కమ్యూనిస్టుల ఆత్మార్పణంతో పది లక్షల ఎకరాల భూములు పేదలకు పంచిన పార్టీ సిపిఐ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు అన్నారు. సిపిఐ వేంసూరు ఎర్రగుంటపాడు గ్రామ శాఖ మహాసభల సందర్భంగా పార్టీ జెండాను కామ్రేడ్ సింగు నరసింహారావు ఆవిష్కరించారు. అనంతరం తుమ్మల శీను, కోతాటి వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో దున్నేవాడికే భూమి కావాలని బ్యాంకుల జాతీయాకరణ





కోసం మహిళలకు ఓటు హక్కు కోసం మహిళలకు ఆస్తిలో వాటా కోసం ఈ దేశంలో కార్మిక వర్గ రక్షణ కోసం పేదలు రైతులు కష్టజీవులు కార్మిక వర్గ పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఐ అని సిపిఐ ఏర్పడి వంద సంవత్సరాలు ఐన ఈ సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ జెండా ఆవిష్కరించి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. అందులో భాగంగా గ్రామ శాఖ మహాసభలు మండల మహాసభలు జిల్లా మహాసభలు రాష్ట్ర మహాసభ నిర్వహించినట్లు 2005 డిసెంబర్ 26వ తేదీ 100 సంవత్సరాల ముగింపు సందర్భంగా ఖమ్మంలో ఐదు లక్ష ల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించినట్లు దీనికి 40 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. కాలంలో ప్రజా పోరాటాలను విస్తృత పరిచి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని తెలిపారు .అదే విధంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధరలు పెరిగిపోయాయని, కులం మతం పేరుతో పేదలను వంచనకు గురి చేస్తున్నారని మతోన్మాదాన్ని ప్రేరేపిస్తూ ఈ లౌకిక ప్రజాస్వామ్య ప్రజాతంత్ర రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయటానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు .రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలను విస్తృత పరిచి ఉద్యమాన్ని ఉధృతం చేసి కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడానికి ముందుకు రావాలని తెలిపారు. ఈ మహాసభలో నూతన కార్యదర్శులుగా వేంసూర్ శాఖ కార్యదర్శిగా ఎస్కే లాల్ మహమ్మద్ ఎర్రగుంటపాడు శాఖ కార్యదర్శిగా తుమ్మల శీను లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య కార్యదర్శి ఎస్కే రంజాన్ బి ,లాల్ మహమ్మద్ ,హమీద్ ,అంజమ్మ వెంకటమ్మ ,వెంకటేశ్వరరావు ,చెన్నారావు, జమలమ్మ, చెన్నారావు, అజయ్ ,రమేష్ ,చెంచమ్మ, హాయ్ షా ,వెంకటమ్మ, ప్రసాదు ,శారద ,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల లో బిజెపి సంబరాలు

**మనప్రజాప్రతినిధి//నేరేడు చర్ల:** కాషాయమయమైన ఉత్తర తెలంగాణ చల్ల శ్రీలతరెడ్డి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి పిలుపు మేరకు టీచర్స్ ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీలు ఘన విజయం సాధించినందుకు గానూ నేరేడుచర్ల మండల,పట్టణ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి ఏర్పాటుచేసిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న బిజెపి పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ఇట్టి సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మెదక్,నిజామాబాద్,ఆదిలాబాద్,కరీంనగర్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య మరియు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా చిన్న మైల్ అంజిరెడ్డిల ఘన విజయాల పట్ల హర్షం వక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ 14 నెలల కుతంత్ర పాలనను తెలంగాణ ఉపాధ్యాయులు, పట్టభద్రులు తిరస్కరించా రని, బిజెపి వైపే తెలంగాణ ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఉండి బిజపి కి పట్టం కట్టారని అన్నారు. ఉత్తర తెలంగాణ బిజెపి కంచుకోటగా మారిందని అన్నారు. అదేవిదంగాఈ విజయంలో పాలుపంచుకున్న ఉపాధ్యాయులకు, పట్టబద్రులకు, బిజెపి నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బిజెపి శ్రేణులు బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంపిణీ చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి విజయోత్సవ వేడుకలలో రాష్ట్ర





కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు,జిల్లా కౌన్సిల్ మెంబర్లు పార్తనబోయిన విజయ్ కుమార్,సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి,పాలకవీడు మండల అధ్యక్షులు నరీ నాయక్,సీనియర్ నాయకుల,మెట్టు శ్రీనివాస్ రెడ్డి తాళ్లూరి రమేష్ నాయుడు, నంద్యాల వెంకటరెడ్డి,జూలూరి అశోక్,అంబటి నాగేశ్వరరావు, కాంపెల్లి నారాయ ణరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి,ఆకుల జగతయ్య, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, నందిపటి హిందూజా, కాలం నాగయ్య, కాంపెల్లి నారాయణ రెడ్డి,పందిరి శ్రీనివాసరెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి, వెన్నం సురే ష్, కాల్వ సైదులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కత్తి కార్తీక గౌడ్





**మనప్రజాప్రతినిధి//దుబ్బాక:**దుబ్బాక మండలం రామక్కపేట గ్రామ వాస్తవ్యులు మిద్దె భూపాల్ గౌడ్ గారి కుమారుడు ఉదయ్ కళ్యాణ్ గౌడ్ – భార్గవి ల వివాహ మహోత్సవం సందర్భంగా ఈ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ఈ కార్యక్రమంలో మల్లయిపల్లి మాజీ ఉపసర్పంచ్ రాములు, మహేందర్ గౌడ్, పరశురామ్,దుబ్బరాజా గౌడ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ చైర్మన్ కుమార్తె వివాహ వేడుకలో కత్తి కార్తీక గౌడు





**మనప్రజాప్రతినిధి//దుబ్బాక:**దుబ్బాక మున్సిపాలిటీ చల్లాపూర్ పరిధిలో శ్రీ రాజ వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కంకణాల దేవయ్య కుమార్తె సుచిత్ర – వినయ్ ల వివాహ మహోత్సవం సందర్భంగా ఈ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ ఈ కార్యక్రమంలో మూడో వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ మల్లారెడ్డి, మల్లయిపల్లి మాజీ ఉపసర్పంచ్ రాములు, మహేందర్ గౌడ్, పరశురామ్,దుబ్బరాజా గౌడ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన ప్రముఖ సంఘ సేవకుడు అయితే పరంజ్యోతి




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 06:**మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో మక్క రాజుపేట రోడ్ లో గల నూతన శ్రీ భవాని టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి,ఈ కార్యక్రమంలో సోమ కిషన్,అయిత రఘురాములు,స్టాలిన్ నర్సింలు,నాగార్జున,కమ్మరి వెంకటేష్,సోమరాజు,సంద్రగు నరసింహులు, కాశ బోయిన మహేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి సార్...

**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే ఆదిమూలం విజ్ఞప్తి**

**ఎమ్మెల్యేను ఆప్యాయంగా పలకరించి వినతలను స్వీకరించిన మంత్రి లోకేష్**



**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా :**సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు గురువారం అసెంబ్లీ అనంతరం మంత్రి శ్రీ నారా లోకేష్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మర్యాద పూర్వకంగా కలిసి తన నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కారం కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్లు, స్మశానాలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఆధునికీకరణ,పేదలకు ఇంటి పట్టాలు,తుఫానుకు కూలిన వంతెనలు మరమ్మత్తు పనులపై ప్రధానంగా విన్నవించినట్లు వెల్లడించారు. అందుకుసానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్తప్పక అన్ని పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈకలయిక సందర్భంగా మంత్రి శ్రీ నారాలోకేష్ఎమ్మెల్యే నుండి వినతులను స్వీకరిస్తూ అన్నా ఆరోగ్యం జాగ్రత్త..' అంటూ ఆప్యాయంగా పలకరించడం గమనార్హం.

## నిరుపేద వధువు వివాహానికి ఆర్థిక సహాయం అందించిన సంద్రుగు శ్రీకాంత్

**మండలం లో ఔదార్యం చాటుతున్న యూవనాయకుడు**




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చి 06:**చేగుంట పట్టణానికి చెందిన ఓ నిరుపేద వధువు పుల్లబోయిన ఎల్లం, అనితల కూతురు ప్రవళిక వివాహానికి ఆర్థిక సహాయం అందించారు. పట్టణంలో ఉంటున్న నిరుపేద కుటుంబం అయిన వధువు ప్రవళిక , వివాహానికి గాను పట్టణానికి చెందిన దాత సంద్రుగు శ్రీకాంత్ క్వింటల్ బియ్యాన్ని, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలో అయినా ఆడపిల్ల ఉంటే వారికి తన తోచిన సాయంగా పుస్తె మట్టెలు, బియ్యం నగదు ఇవ్వడం జరుగుతుందన్నారు ,ఈ కార్యక్రమం లో సంద్రుగు రాజు, తిరుపతి, ప్రశాంత్, సాయికుమార్, శ్రీమాన్, ప్రవీణ్, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ బిగ్ షాక్



**మనప్రజాప్రతి నిధి//జనగామ:**ఈ రోజు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పనేండూ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ ని కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది,మాజీ వార్డు మెంబర్ సుద్దాల లక్ష్మణ్ బుట్టి బాగయ్య లు కూడా కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట డిసిసి ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ మండల అధ్యక్షులు కొమ్ము రవి పిఏసిఎస్ ఛైర్మెన్ మేర్గు కృష్ణ, మాజీ కౌన్సిలర్ ముస్త్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వినుత కోటా సమక్షంలో జనసేన పార్టీ లో చేరిన రిటైర్డ్ తాసీల్దారు చిట్టతూరు చంద్రశేఖర్ రావు..

**మనప్రజా ప్రతినిధి//రేణిగుంట :**రిటైర్డ్ తాసీల్దారు చిట్టతూరు చంద్రశేఖర్ రావు జనసేన పార్టీ సిద్ధాంతాలు , పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జన సేన పార్టీ నాయకులు శ్రీ కొట్టిడి మదు శేఖర్ ఆధ్వర్యంలో ఈరోజు శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా సమక్షంలో జనసేన పార్టీ లో చేరారు. పార్టీలోచేరిన శ్రీ. చంద్రశేఖర్ రావు గారికి శ్రీకాళహస్తి పట్టణంలోని నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో వినుత కోటా గారు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూలో ఎమ్మార్వోగా ఉన్న అనుభవంతో పార్టీ బలోపేతానికి, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చంద్రశేఖర్ రావు తెలిపారు. తాసీల్దారుగా పని చేసిన అనుభం ఉన్న వారు పార్టీలో చేరడం శ్రీకాళహస్తిలో పార్టీ బలోపేతానికి ఉపయోగపడుతుందని వినుత సంతోషాన్ని వ్యక్తం




చేసి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, నాయకులు కొట్టిడి మదుశేఖర్ ,



తొట్టంబేడు ఇంఛార్జి పేట చంద్రశేఖర్,నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు లక్ష్మి,రాజ్య లక్ష్మి, వెంకట రమణ యాదవ్,దుమ్ము రాయల్,పాల్గొన్నారు.

## బూర్గంపాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం గురువారం రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ బూర్గంపాడు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్



స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంటికి కనపడకుండా ఆన్లైన్




ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.

## చేగుంట లో బిజెపి విజయోత్సవ సంబరాలు

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 06 :** ఉత్తర తెలంగాణలో టీచర్ ఎమ్మెల్సీ,పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలిచిన సందర్భంగా చెగుంట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం దగ్గర రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం మండల పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అలవి గాని హామీలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇచ్చిన హామీలను తుంగలో దొరికి అబద్దాలు ప్రచారం చేయడం వల్లనే ఈరోజు ఉత్తర తెలంగాణలోని 13 జిల్లాల ప్రజలు 33 ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో, ఆరు ఎంపి స్థానాల్లో, 277 మండలాల్లో బిజెపికి స్పష్టంగా ఓట్లు వేసి కేంద్రంలో రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీచర్ ఎమ్మెల్సీ స్థానాన్ని పట్టభద్రుల స్థానాన్ని బిజెపికి కట్టబెట్టారన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో బిజెపి జండా ఎగరవేస్తుందని వారన్నారు. ఈ



సందర్భంగా గాంధీ చౌరస్తాలో టపాకాయలు కాల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యమంలో మండల అధ్యక్షుడు చింతల భూపాల్,బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం గణేష్ రవికుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి,ఉపాధ్యక్షుడు భిక్షపతి,విహెచ్పీ ఖండ ప్రముఖ్ సురేష్,మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి,టెలికం మెంబర్ బాలచందర్,నాగరాజ్,మండల ఉపాధ్యక్షుడు సాయిబాబా,ప్రధాన కార్యదర్శి నర్సింలు,సీనియర్ నాయకులు హరిశంకర్, వే ను తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ మృతి

**వేలాదిగా తరలివచ్చి ఘన నివాళులర్పించిన అభిమానులు**

**జోహార్ కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ జోహార్ జోహార్**

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ మౌలాలి:** మల్కాజ్గిరి సర్కిల్ మౌలాలి డివిజన్ గాంధీనగర్‌లో సీనియర్ పాత్రికేయులు కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ మంగళవారం గుండె పోటుతో మృతి చెందారు. వారి ఇంటి దగ్గర విషాద ఛాయలు అలుముకున్నాయి కడసారి చూపు కోసం భారీ జనంతో కిక్కిరిసిన కాలనీ పరిసర ప్రాంతాలు ఇన్ని రోజులు కలిసి మెలిసి తిరిగిన సంతోష్ ఇక లేరని వార్త తోటి జర్నలిస్టులు జీర్ణించుకోలేకపోతున్నారు గత రెండు దశాబ్దాలుగా ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విశేష సేవలు అందించి ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రింటింగ్ ప్రెస్ నిర్వహిస్తూ మీడియా రంగంలోకి అడుగుపెట్టి తనదైన శైలిలో కథనాలు ఇంటర్వ్యూలు ప్రత్యేకతను చాటుకున్నారు




మీడియా రంగ విలువలను కాపాడుతూ మంచికి మారుపేరుగా ,సౌమ్యుడిగా నిలిచారు. మల్కాజ్గిరి సర్కిల్ మౌలాలి డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ లో నివాసముంటున్న కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ అంతిమయాత్ర రాత్రి 7 గంటల సమయంలో ప్రారంభం అయింది. వేలాదిగా తరలివచ్చిన అభిమానులు బంధుమిత్రులు బరువెక్కిన గుండెలతో కన్నీటి పర్యంతమై కడసారి వీడ్కోలు పలికారు. అమర్ రహే అమర్ రహే కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ అమర్ రహే జోహార్ జోహార్ కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. గాంధీనగర్ మీదిగా రాధికా చౌరస్తా కమలానగర్, టిఎస్ఐఐసి కాలనీ, ఈసీఐఎల్ చౌరస్తా, మౌలాలి, జెడ్ టీ ఎస్ మీదిగా అంతమయాత్ర కొనసాగింది. లాలాపేటలోని స్మశానవాటికలో అంతక్రియలు నిర్వహించారు. పాత్రికేయ మిత్రులు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు,అధికారులు,రాజకీయ నాయకులు, బంధుమిత్రులు, కూరెల్లి సంతోష్ కుమార్ గౌడ్‌కు ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు వారి వారి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.

## ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా :** మేడ్చల్ ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ పరిధిలోని పారిశ్రామిక వాడలో చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రొడక్ట్స్ స్టాల్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ఇండస్ట్రీస్ సమస్యల పరిష్కా రానికి తప్పకుండా కృషి చేస్తాన ని హామీ ఇచ్చారు. మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని ఆయన అన్నారు. స్టాల్ ఏర్పాటు చేసిన కంపెనీ వారికి అభినందనలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఇలాంటి కార్యక్ర మాలు మునుముందు కొనసాగించాలని ఆయన అన్నారు..150 కోట్ల తో పారిశ్రామిక వాడలో రోడ్ల కోసం నిధులు మంజూరు చేయించాను అని కన్వెన్షన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. దాని ఏర్పాటు కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ రెడ్డి, అధ్యక్షుడు గోవింద రెడ్డి, ఛైర్మెన్ రోషి రెడ్డి చంద్ర శేఖర్, వెంకట రమణ, మోహన్, మూర్తి , యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంజిరెడ్డి గెలుపుకు సంబరాలు చేసుకున్న బిజెపి శ్రేణులు

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, జామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.దీనిలో భాగంగా కొండపాక మండల బిజెపి పార్టీ నాయకులు గురువారం రోజు వెలికట్ట అడ్డ రోడ్డు సర్కిల్లో బాణా సంచా పేల్చి, మిఠాయిలు పంచారు.అనంతరం వారు మాట్లాడుతూపట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఘన విజయం సాధించిన చిన్నమైల్ అంజిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో అభివృద్ధి దిశగా దూసుకుపోతుంది అన్నారు. రానున్న రోజుల్లో మనదేశంలోని ప్రతి రాష్టంలో బిజెపి జెండా ఎగరడం ఖాయం అన్నారు. ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ రేపు జరగబోయే స్థానిక



ఎన్నికల్లో ఓటమి పాలవడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు నీల సత్యం, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి బర్రె కిషన్, మండల ప్రధాన కార్యదర్శి నల్ల మల్లేశం,





మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు తుప్పుడు స్వామి, యువ మోర్చా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రవీణ్ గౌడ్, అభిలాష్ రెడ్డి ,జయరాములు, మంతూరి రాజు, బిక్షపతి,నారాయణరెడ్డి, కిషన్ రావు, రమేష్ తదుపరులు పాల్గొన్నారు.


# వైసీపీ ప్రభుత్వంలో ఇష్టానుసారంగా నకిలీ ఇంటి పట్టాల పంపిణీ...

### ఒక ఇంటి స్థలానికి ఇరువురు లబ్ధిదారులు వాగ్వాదం..
### న్యాయం కోసం మీడియాని ఆశ్రయించిన దళిత మహిళ

**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:**తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం తొండవాడ పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీలో ఘటన ఏది నకిలీపట్టా?ఏది అధికారికంగా మంజూరైన పట్ట పట్టా? తెలియకుండా అయోమయ పరిస్థితిలో లబ్ధిదారులు.గతంలో పలుమార్లు జగనన్న కాలనీ పేరుతో ఇలాంటి దండాలు నిర్వహిస్తున్నారని చెప్పిన పట్టించుకోని రెవె న్యూ అధికారులు.ఎన్డీఏ కూటమి ఏర్పడిన తర్వాత తొండవాడ పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీని సందర్శించిన ఎమ్మెల్యే.గత ప్రభుత్వంలో వచ్చిన ఆరోపణలపై విచారణకు ఆదేశించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఇప్పటికైనా నకిలీ పట్టాలపై సమగ్ర విచారణ చేపట్టాలంటున్న లబ్ధిదారులు.నకిలీ పట్టాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటున్న ప్రజా సంఘాలు.







# రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**మన ప్రజాప్రతినిధి//చేర్యాల న్యూస్ :**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ నియోజకవర్గ నేతలు ఈరోజు తపాస్ పల్లి రిజర్వాయర్, రంగనాయక సాగర్, లో నీటిని నింపే విషయమై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి ఇక్కడి సమస్యలను వివరించారు ఈ విషయమై స్పందించిన ఇరిగేషన్ శాఖ మంత్రి వెంటనే ఇరిగేషన్ శాఖ అధికారులకు రిజర్వాయర్లో నీటిని నింపాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్, మాజీ జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, కొమ్ము నర్సింగరావు, పాల్గొన్నారు ఎంపీ మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలోని మద్దూర్, చేర్యాల,



దూల్మిట్ట, మండలాల్లో నీరు లేక పంటలు ఎండిపోతున్న రైతుల బాధలు చూడలేక ఈ రోజు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి రిజర్వాయర్ లో నీటిని నింపాలని అలాగే పంటలకు


CHAMALA KIRAN KUMAR REDDY
MEMBER OF PARLIAMENT
(LOK SABHA)
MEMBER - HOUSING AND URBAN AFFAIRS
MEMBER - CONSULTATIVE COMMITTEE FOR MINISTRY OF TEXTILE

501, Kaveri Apartment,
Dr. B.D. Marg, New Delhi-110001
Cell : 9908355699, 9499100398
9000788822
Villa No.36, Aparna Shangrila
Gachibowli, Hyderabad-32

తేది: 06.03.2025

శ్రీయుత గౌరవనీయులైన ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి,
నీటి పారుదల శాఖ మాత్యులు,
తెలంగాణ ప్రభుత్వం,

అయ్యా !

విషయము: రంగనాయక సాగర్ నుండి D-10 కెనాల్ నుండి తపస్ పల్లి రిజర్వాయర్ D-3 కెనాల్ పరిధి లో ఉన్న ఆయకట్టు స్థిరీకరణ కొరకు అభ్యర్థన.

****

జనగామ నియోజక వర్గం దూల్మిట్ట, చేర్యాల మండలాల పరిధిలోని కమలాయ పల్లి, అర్జునపట్ల, ఆకునూరు, జాలపల్లి లింగాపూర్, దూల్ మిట్ట గ్రామాల పరిధిలోని సుమారు ఆరు వేల ఎకరాలకు రంగనాయక సాగర్ D-10 కెనాల్ కింద స్థిరీకరించాలని తమరితో విన్నవించుకుంటున్నాము.

కావున మీరు సహృదయంతో స్పందించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చి తక్షణమే రైతులను ఆదుకోగలరని నా యొక్క మనవి.

ఇట్లు
మీ విధేయుడు
(చామల కిరణ్ కుమార్ రెడ్డి)

E-in-C, Irrigation
E-in-C, Gajwel
kindly consider and do the needful.
06 Mar 25

సాగునీరు మరియు అన్ని గ్రామాలలో చెరువులను నీటితో నింపాలని కోరామని అన్నారు కిరణ్ కుమార్ ని ,మాజీ జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డిని మరియు నరసింగ రావుని ఇతర కాంగ్రెస్ నాయకులను రైతులు పడే సమస్యల గురించి ముందుకు వచ్చినందుకు వారికి ఎంపీ అభినందనలు తెలిపారు.

# జడ్పీహెచ్ఎస్ పెంచికల్ దిన్నె కు ఆర్థిక సహకారం



**మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల:**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె పూర్వ విద్యార్థి, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి, పెంచికల్ దిన్నె గ్రామ వాస్తవ్యులు నిమ్మల పాండురంగయ్య గారు తన అర్ధాంగి అయిన కీర్తిశేషులు నిమ్మల.ఝాన్సీలక్ష్మి గారి జ్ఞాపకార్థం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పెంచికలదిన్నె కు 10,016 రూపాయల ఆర్థిక సహకారం అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాసరావు గారు పాండురంగయ్య గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని ప్రభుత్వ పాఠశాలను తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, గ్రామస్తులు అందరూ కలిసి అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.రాఘవరెడ్డి,ఎ.వెంకటేశ్వర్లు,కె.ఆర్. శ్యాంసుందర్రావు,కె.యాదయ్య, ఎస్.అనిల్ కుమార్, డి.ఏసు పాదం, బి.లింగయ్య పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ ,06 ,మార్చ్ :** కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ హెల్త్ హైదరాబాద్ తెలంగాణ వారి ఆదేశాల మేరకు 6.3.2025 రోజున తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ సూర్య శ్రీ రావు గారు అధ్యక్షతన సిరిసిల్ల పట్టణంలో గల స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. రేడియాలజిస్ట్ మరియు గైనకాలజిస్ట్ డాక్టర్లు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ కావాల్సిందిగా, లింగ నిర్ధారణ నిషేధిత చట్టం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం లో భాగంగా స్కానింగ్ సెంటర్ లను తనిఖీ నిర్వహించినారు. ఈ తనిఖీలలో రికార్డులను,ఫారం ఎఫ్లు సరిగా నిర్వర్తించవలసిందిగా సూచించినారు.ఈ తనిఖీ కార్యక్రమం లో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ సుచిత్ర లక్ష్మి, జిల్లా పిఓఎంహెచ్ఎన్ ఇన్చార్జ్ డాక్టర్ సంపత్ కుమార్, సఖి కన్సల్టెంట్ రోజా, శ్రీలత పోలీస్ కానిస్టేబుల్,డిప్యూటీ డెమో రాజ్కుమార్,హెచ్ఈ బాలయ్య గారు,డాటా ఎంట్రీ ఆపరేటర్మహేష్ గార్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కావాలని అడగబోను

### కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్,మార్చి6:** తాను ఎమ్మెల్సీ అడగటం లేదని, తాను అడగనని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నేత జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కావాలని దేబురించే పరిస్థితి తనకు లేదన్నారు. తనకు పార్టీ ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చిందని, పోటీ చేసినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయాయని, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నానని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ పదవి కావాలని పదేపదే అడిగే గుణం తనది కాదని ఆయన తెలిపారు. గురువారం ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈ విషయంలో మీడియా మిత్రులు ఎవరూ కూడా ఎమ్మెల్సీ విషయంలో ఊహాగానాల వార్తలు రాయొద్దని ఆయన సూచించారు.2017 లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభ ఏర్పాట్ల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లాలని, ఆరు నెలల నుంచి ఢిల్లీకి వెళ్లి రాహుల్కు చెప్పాలని అనుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ సభ ఏర్పాట్లు, ఎలాంటి పరిస్థితుల్లో ఆ సభ ఏర్పాట్లు చేశానో రాహుల్కు స్వయంగా చెప్పాలని ఢిల్లీకి వెళుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీకి వెళ్లిన తర్వాత రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ దొరికితే ఆయనతో మాట్లాడుతానని ఆయన స్పష్టం చేశారు.

# అమెరికా పరిణామాలతో ఆందోళన

### మీడియా సమావేశంలో సిపిఐ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్,మార్చి6**ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక భారతీయులకు రక్షణ లేకుండా పోయిందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. అమెరికాలో తాజా పరిస్థితిపై ఆయన మీడియాతో మాట్లాడారు. 'మోడీ వివిధ దేశాల అధినేతలతో సమావేశాలకే పరిమితం అవుతున్నారు.. ప్రపంచంలో అత్యంత శక్తి వంతమైన దేశంగా ఉన్న అమెరికా బెదిరింపులకు దిగడం సరికాదు.. ఇతర దేశాల సంపదను కొల్ల గొట్టేందుకు అమెరికా ప్రయత్నం చేస్తుంది.. ఎలాన్ మాస్క్ తో డిబేట్ సందర్బంగా వీధి రౌడీ లాగ ట్రంప్ ప్రవర్తన ఉంది.. ప్రపంచ వ్యాప్తంగా ట్రంప్ కు వస్తున్న వ్యతిరేతను భారత్ తరుపున మోడీ ఉపయోగించుకోవాలి.. లేదంటే వంద కోట్ల భారతియుల ప్రయోజనాలను అమెరికా కు తాకట్లు పెట్టినట్లు అవుతుందని నారాయణ అన్నారు. ప్రపంచ పెట్టుబడి దారులంతా ఏకం అయ్యే ప్రమాదం ఉంది.. దీనిమీద చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పి..మోడీతో ట్రంప్ కు చెప్పించే బాధ్యత చంద్రబాబు తీసుకోవాలని నారాయణ వ్యాఖ్యానించారు. అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులను అక్కడి ప్రభుత్వం వెనక్కి పంపిస్తోంది. ఇప్పటికే మిలిటరీ విమానంలో వందలాది మంది భారతీయులకు తిరిగి పంపించింది. ఈ అంశంపై ఇప్పటికే ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై మండిపడుతున్నాయి. భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. ఈ అంశంపై స్పందించారు. అక్రమ మార్గాల ద్వారా దేశంలోకి ప్రవేశించిన వారిని తొలుత అమెరికా తిప్పి పంపిందన్నారు. వారంతా అమెరికా భద్రతకు ముప్పుగా పరిణమించారని అక్కడి ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు.

# భూపాలపల్లి అటవీ ప్రాంతంలో చిరుత సంచారం

### ఆందోళనలో స్థానిక ప్రజానీకం - చిరుత సంచారాన్ని ధృవీకరించని అటవీశాఖ

**జయశంకర్ భూపాలపల్లి,మార్చి6:** వామ్మో.. పులి సంచరిస్తోందంటూ జిల్లాలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఎక్కడిదో వీడియో తెలియదుకానీ సోషల్ మీడియాలో మాత్రం వైరల్ అవుతోంది. గోరుగత్తుపల్లి శివారులోని బొక్కిచెరువు సమీపంలో చిరుత పులి సంచరిస్తుందని పుకార్లు జోరందుకున్నాయి. మొక్కజొన్న చేను వద్ద చిరుత పులి తిరుగుతున్న వీడియోను ఓ మహిళ రికార్డు చేసిందంటూ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం పులి పాదముద్రలు గుర్తించాకే స్పష్టత ఇస్తామని చెబుతున్నారు. స్థానికులు మాత్రం చిరుత పులి వార్తలపై ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా చిరుత సంచారం వార్త జిల్లాలో తీవ్రం భయాందోళనకు గురిచేస్తోంది.అయితే జిల్లాలో గత 15 రోజులుగా పులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. అయితే ఓ చోట కనిపించిందంటూ అటవీ అధికారులకు సమాచారం అందడం, వారు అక్కడకు చేరుకుని పాదముద్రలు గుర్తించేలోగా వేరే ప్రదేశానికి వెళ్లిపోవడం జరుగుతూ వస్తోంది. గత పది రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది జిల్లాలో. ఈ క్రమంలో గోరుగత్తుపల్లికి సంబంధించిన ఓ వీడియో మాత్రం సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్గా మారింది. ఆ గ్రామానికి చెందిన ఓ మహిళా రైతు ఈ వీడియోను చిత్రీకరించినట్లు చెబుతున్నారు. మొక్కజొన్న చేను గట్టుపై నుంచి చిరుత వెళ్తున్న దృశ్యాలు ఆ వీడియోలో కనిపిస్తున్నాయి. అయితే ఈ వీడియోను చూసిన అటవీ శాఖ అధికారులు మాత్రం.. పులి సంచారాన్ని ఇంకా ధృవీకరించలేదు. ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడ పులి పాదముద్రలు గుర్తించాకే నిర్ధారిస్తామని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. అయితే వీడియో తమ ఊరిదే అని గ్రామస్తులు చెబుతున్నారు.

# విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం

### శంకుస్థాపన చేసిన ట్రస్టీ నారా భువనేశ్వరి

**విజయవాడ,మార్చి6:** విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్టు భవన్ నిర్మాణానికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి గురువారం ఉదయం శంఖుస్థాపన చేశారు. స్థానిక సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శంకుస్థాపన కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. విజయవాడ టీచర్స్ కాలనీలోని సాయిబాబా గుడి వీధిలో 600 గజాల స్థలంలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు.ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. ఐదంతస్థుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని.. సమాజానికి ఏది అవసరమో, సేవభావంతో అది చేసేందుకు ఎన్టీఆర్ ట్రస్టు ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఏదైతే చెప్పామో అది చేసి చూపటమే ఎన్టీఆర్ ట్రస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు. రక్తదానంతో పాటు తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులను ఆదుకునే లక్ష్యంతో ఇక్కడ సేవలు అందిస్తామని భువనేశ్వరి స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవకు ట్రస్టు తలుపులు ఎప్పుడు కొట్టినా 24 గంటలూ అందుబాటులో ఉంటామన్నారు.

# పోలవరం, విశాఖ ప్లాంట్కు అధిక ప్రాధాన్యం

### ప్రాజెక్టుల పూర్తికి కట్టుబడి ఉన్నామన్న నిర్మలమ్మ

**విశాఖపట్నం,మార్చి6:**పోలవరం ప్రాజెక్ట్ను త్వరగా పూర్తి చేయాలన్న సంకల్పంతో అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వంగా కాకుండా తమ బాధ్యతగా సహకారం అందిస్తున్నామన్నారు. విశాఖలో వివిధ వ్యాపార వర్గాలు కేంద్ర బడ్జెట్పై పోస్ట్ బడ్జెట్ చర్చలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. విశాఖలో బ్జడెట్పై వివిధ వర్గాల ప్రజలను కలసి వారి సలహాలు, సూచనలు తీసుకున్నామని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్కు ఎక్కువ మొత్తం కేటాయించినట్లు తెలిపారు. స్టీల్ ప్లాంట్ను పునరాభివృద్ధి చేయడానికి 11 వేల కోట్లు సహకారం అందిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అమరావతి రాజధానికి కూడా సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రం కలిసి చేస్తున్న అన్ని ప్రాజెక్టులకు లోటు లేకుండా కేటాయింపులు చేస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక సమస్యల వలన పోలవరం ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందని కామెంట్స్ చేశారు. విభజన సమయంలో పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చామని, ఖచ్చితంగా పోలవరం ప్రాజెక్ట్ను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఇతర దేశాలు తరహాలో మన దేశం అభివృద్ధి చెందాలి అంటే ఆదాయ వనరులు పెంచుకోవాలని సూచించారు.ఈ క్రమంలోనే తాను పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో నివసించి అక్కడ నీటి కష్టాలు అనుభవించినట్లు తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా నేరుగా ఇంటికి మంచినీరు ఇచ్చే బృహత్తర ప్రాజెక్టును చేపడుతున్నామన్నారు.

# మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలు 200కు పెంపు

**అమరావతి,మార్చి6:** మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలు 200కు పెంచినట్టు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ ఏడాది జనవరిలో 161 సేవలతో ప్రారంభించిన 'మనమిత్ర' అనతి కాలంలోనే 200 సేవలు అందించే అద్భుతమైన మైలురాయి సాధించిందన్నారు. ఏపీలో డిజిటల్ గవర్నెన్స్ శక్తికి ఇదో నిదర్శనమని చెప్పారు. పౌర సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడం, సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజలకు సౌలభ్యం, పారదర్శకతను పెంచుతుందని అభిప్రాయపడ్డారు. సామాన్యుల ప్రయోజనం కోసం పౌర, కేంద్రీకృత సేవలను తాము విస్తరిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

# అసెంబ్లీలో నిలదీస్తారనే భయంలో జగన్: ఆది

**అమరావతి,మార్చి6:** జగమంతా ఈ జగములో చేయనన్ని తప్పులు వైకాపా అధినేత జగన్ చేశారని భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి విమర్శించారు. తన తప్పులను అసెంబ్లీలో ప్రశ్నిస్తారనే భయంతోనే జగన్ అసెంబ్లీకి రాకుండా తప్పించుకొని తిరుగుతున్నారని ఆరోపించారు. రాష్ట్రం బాగు కోసం జగన్ అసెంబ్లీకి రావాలని ఆదినారాయణరెడ్డి ఆహ్వానించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్ర స్థాయిలో ఖండించారు. జనసేన 21 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాల్లో పోటీ చేసి ఘన విజయం సాధించిందని, వైకాపా 175 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తే కేవలం 11 సీట్లు మాత్రమే గెలిచిందని గుర్తు చేశారు.

# రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో నిలదీయండి

### పోలవరం ఎత్తు తగ్గింపు..విశాఖ స్టీల్ ప్రైవేటీకరణలపై మాట్లాడండి
### డీ లిమిటేషన్ వ్యవహారంపైనా కేంద్రాన్ని నిగ్గదీయండి
### పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపిలకు జగన్ సూచన




**అమరావతి,మార్చి6:** రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దు.. రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో గట్టిగా గళం వినిపించండని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశర చేశారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తు ఎంతో కీలకం అన్నారు. ఈ ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర విఘాతం.. కేంద్ర కేబినెట్లో ఇద్దరు టీడీపీ మంత్రులున్నా.. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించక పోవడం దారుణం అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా.. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు టీడీపీ ఎంపీలు వ్యవహరిస్తున్నారని జగన్ మండిపడ్డారు.. ఆంధ్రుల హక్కుగా, ఎన్నో త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ప్లాంట్ను ఎలాగైనా కాపాడుకోవాలి.. ప్రైవేటీకరణ జరగకుండా కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు. నియోజకవర్గాల పునర్విభజనపై రకరకాలుగా చర్చ సాగుతుంది.. ఉత్తరాదిలో పెరిగనట్లుగా దక్షిణాదిన సీట్లు పెరగవన్న ప్రచారం ఉంది.. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్రం నుంచి స్పష్టత వచ్చేలా పార్లమెంటలో ప్రస్తావించాలని ఎంపీలకు వైఎస్ జగన్ సూచించారు.. కేంద్రం, రాష్ట్రంలో ఒకేసారి ఎన్నికలు జరిగితే, ఈవీఎంలు కాకుండా బ్యాలెట్ విధానంలో ఎన్నికల కోసం డిమాండ్ చేయాలి.. అభివృద్ధి చెందిన దేశాల్లో బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు జరుగుతున్నాయి.. మొదట్లో ఈవీఎంలతో పోలింగ్ నిర్వహించిన దేశాలు ఆ తర్వాత బ్యాలెట్ విధానానికే మారాయని గుర్తుచేశారు. నిరుపేదలకు వైద్య విద్యను మరింత అందుబాటులోకి తెచ్చేందుకు వైసీపీ ప్రభుత్వంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేశాం.. పూర్తయిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దిశలో చంద్రబాబు ప్రభుత్వం ఉందని.. విద్యార్థులకు వైద్య విద్య.. ప్రతి జిల్లాలో పేదలకు అత్యాధునిక వైద్యాన్ని ఉచితంగా అందించే ఉద్దేశంతో కొత్త మెడికల్ కాలేజీలు నిర్మించామన్నారు..